## వాస్తు దోషానికి పరిహారం పేరిట మోసం

### రూ.2 లక్షలు దండుకున్న జ్యోతిష్యుడు
### పోలీసులకు బాధితుడి ఫిర్యాదు, కేసు నమోదు

వెంగళరావునగర్, ఆగస్టు 25: వాస్తు దోషానికి పరిహారం చేస్తానని నమ్మబలికి ఓ జ్యోతిష్యుడు రూ.2 లక్షలు దండుకున్న ఘటనపై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్లారెడ్డిగూడలోని సాయి శ్రీనివాస్ రెసిడెన్సీలో నివాసముండే గజం నర్సింగరావు (69) రిటైర్డ్ ఐటీ ఉద్యోగి. నర్సింగరావుకు వాస్తు పట్టింపులు ఉన్నాయి. తనకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, ఆ సమస్యలు తీర్చాలని కోరుతూ గత మార్చి నెలలో అదే ప్రాంతంలో నివాసముండే వాస్తు నిపుణుడు మానాపురం ఉమా మధుసూదన్‌రెడ్డిని కలిశాడు. నర్సింగరావు ఇంటిని చూశాక.. మీ ఇంటికి వాస్తు దోషం ఉన్నదని.. దోష పరిహారం చేస్తానంటూ మధుసూదన్‌రెడ్డి నమ్మబలికాడు. తనకు ఎంతో పలుకుబడి ఉన్నదని, బ్యాంకు అధికారులకు చెప్పి పీఎంఆర్‌వై పథకం కింద రూ.30 లక్షలు ఇప్పిస్తానని చెప్పి.. కమీషన్‌గా రూ.2 లక్షలు ముందే తీసుకున్నాడు. జూన్ నెలలో రూ.2 లక్షలు ఇచ్చినా.. ఇప్పటికీ ప్రభుత్వ సాయం అందలేదు. ఆరా తీసేందుకు జ్యోతిష్యుడి ఇంటికి వెళ్లగా.. ఏవో కారణాలు చెబుతూ వచ్చాడు. కొద్ది రోజుల తర్వాత చూడగా ఇంటికి తాళం వేసి ఉడాయించాడు. తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదే విధంగా.. ఉమా మధుసూదన్ రెడ్డి నివాసముండే అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్ ఎస్.రాంబాబు వద్ద కూడా డబ్బులు తీసుకున్నాడు. రాంబాబు కుమారుడికి ఇండియన్ నేవీలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.3 లక్షలు తీసుకున్నాడు. ఉద్యోగం రాకపోవడంతో తన రాజకీయ పలుకుబడితో డబుల్ బెడ్రూమ్ ఇప్పిస్తానని నమ్మబలికి మరో లక్ష దండుకున్నాడు. మొత్తం నాలుగు లక్షలు తీసుకుని ఇంటికి తాళం వేసి ఉడాయించడంతో వాచ్‌మన్ రామ్‌బాబు ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు మరో కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న మధుసూదన్ రెడ్డి కోసం గాలిస్తున్నారు.

## బైక్‌ను ఢీకొట్టిన లారీ

### తల్లీకూతురు మృతి.. పలువురికి స్వల్ప గాయాలు

కొత్తూరు, ఆగస్టు 25 : మద్యం మత్తులో వేగంగా లారీ నడుపుతూ ముందున్న బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో తల్లీకూతురు మృతి చెందారు. ఈ ఘటన కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని చేగూర్ రోడ్డు వద్ద ఆదివారం జరిగింది. కొత్తూరు సీఐ నరసింహారావు కథనం ప్రకారం.. షాద్‌నగర్‌కు చెందిన కర్ణకోట సాయికృష్ణ, భార్య కావ్య ఇద్దరు కుమార్తెలతో కలిసి ఉప్పుగూడకు వెళ్తున్నారు. అయితే వారు కొత్తూరు మున్సిపాలిటీలోని చేగూర్ రోడ్డు వద్దకు రాగానే హుగ్లీ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న లారీ వేగంగా దూసుకొచ్చి వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయికృష్ణ భార్య కావ్య(25), చిన్న కుమార్తె అనన్య(1) అక్కడికక్కడే మృతి చెందారు. ఆ లారీ వేగంగా వెళ్లి మరో బైక్, ఆటోనూ ఢీకొట్టింది. ఆటోలో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. మృతురాలు భర్త సాయికృష్ణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. అయితే సాయికృష్ణ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. లారీ డ్రైవర్ షేక్ మహమూద్ మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్ చేయడంతోనే ఈ ప్రమాదం జరిగిందని, అతడిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ చెప్పారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PACKERS & MOVERS**



★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

**GOLD FINANCE**



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-332623

**OLD AGE HOME**



★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

**PLOT FOR SALE**

★కలీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. NT-326216

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027. NT-331722

★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299. NT-339550

★Plot for Sale at Shadnagar, Mahabubnagar, Bhuthpur, Bhongir, HMDA, MUDA, DTCP and Farm Site's for Reasonable Price, EMI also available. Ph: 9392333567. NT-336704

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-332587

★శ్రీశైలం హైవేకి రియల్ బూమ్ వచ్చింది... తక్కువ ధరలో వున్నప్పుడే ప్లాట్స్ కొనండి... కోటీశ్వరులు కండి. మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూర్‌లో ప్లాట్స్, విల్లాస్, ఇండ్లు అమ్మబడును. Cont: 8008091512. NT-332631

**LAND FOR SALE**

★ఊటీ (Ooty Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 8 ఎకరాల భూమి, ఇల్లు గెస్ట్‌హౌసెస్ & రిసార్ట్స్ విల్లాలు కట్టుటకు అమ్మబడును. 9500108888. NT-326226

**HMDA PLOTS**

★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322. NT-336701

**FARM HOUSE FOR SALE**

★DTCP RERA Approved Layoutలో కస్టమర్ ఇండివిడ్యుయల్ ఫామ్‌హౌస్ 65 లాక్స్ మాత్రమే. Tinny హౌస్, స్విమ్మింగ్‌పూల్, మంత్లీ రెంటల్: 25,000rs. 6304274859. NT-339543

**WANTED**

★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్స్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు, జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హౌస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు All ఏరియాస్. Ph: 9030121804. NT-339549

★అర్జెంటుగా హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు కార్ డ్రైవర్స్ కావలెను. సంప్ర: 9392663777, 9246663777. NT-336703

**CHANGE OF NAME**

★I, UPPALAPATI SAI SUMEDH Babu R/o FNo 201 Gangadhara Enclave Subhodaya Cly KUKATPALLY Hyd 72. Changed my Name as UPPALAPATI SUMEDH. For Future purposes. NT-331729

★I Nalamwar Sudhakar S/o. Rajanna R/o 4-3-18/50, Bhuktapur, Munnur Kapu Sangha Bhavan, Ambedkar Chowk, Adilabad, Telangana -504001 have changed my name to Nalam Sudhakar. NT-37321

**LOST**

★I, ROHIT NAIDU S/o V. SHEKHAR NAIDU* R/o 12-13-476/202/B, Innovation Enclave, Street No.2,Lane No.5, Tarnaka, Secunderabad- 500017 Lost my Original Link Documents No.1173/1998 and 2573/2006 while travelling from Tarnaka to Habsiguda, if found please cont: 8125220913 NT-326239

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205


# వ్యభిచార గృహాలనూ వదలట్లే

**అక్కడి నుంచి కూడా ఖాకీలకు మామూళ్లు**
**కొందరు కామవాంఛ సైతం తీర్చుకుంటున్న వైనం**
**మధురానగర్ ఠాణా పరిధిలో వెలుగులోకొచ్చిన వ్యవహారం**
**వాంగ్మూలంలో వెల్లడించిన నిందితులు**
**విచారణ చేస్తున్నాం: మధురానగర్ ఇన్‌స్పెక్టర్**



సిటీబ్యూరో/వెంగళరావునగర్, ఆగస్టు 25 (నమస్తే తెలంగాణ): అవినీతి, అక్రమాలకు పాల్పడొద్దంటూ ఎన్ని హెచ్చరికలు చేసినా కిందిస్థాయి సిబ్బంది మైండ్ సెట్ మారడం లేదు. వెస్ట్‌జోన్ పరిధిలోని మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహించే ముగ్గురు కానిస్టేబుళ్లు, ఒక హోంగార్డు అవినీతి అక్రమాలు వెలుగులోకొచ్చాయి. వారు చేసిన చేష్టలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి. వ్యభిచార గృహ నిర్వాహకులను అరెస్ట్ చేసిన సమయంలో నిందితులు ఈ విషయాన్ని వెల్లడించడంతో దర్యాప్తు అధికారులు సైతం విస్తుపోయారు. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి.. మధురానగర్ ఠాణా పరిధిలోని ఇంజినీర్స్ కాలనీలో రెయిన్ ఫ్యామిలీ సెలూన్ స్పా పేరుతో వ్యభిచార గృహం నడుస్తుందనే సమాచారం రావడంతో ఈ నెల 23న టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మధురానగర్ పోలీసులు కలిసి దాడి చేశారు. వ్యభిచార గృహం నిర్వహిస్తున్న బాలరాజ్, రజితను అరెస్ట్ చేశారు. నిందితులను విచారణ చేసే సందర్భంగా.. పెట్రోలింగ్ నిర్వహించే కానిస్టేబుళ్లకు నెలవారీగా మామూళ్లు ఇస్తున్నట్లు వెల్లడించారు. దామోదర్, సతీశ్, నాగరాజు అనే కానిస్టేబుల్, రాజు అనే హోంగార్డుకు నెలవారీగా మామూళ్లు ఇస్తున్నామనే విషయాన్ని వెల్లడించారు. వ్యభిచార గృహానికి వివిధ ప్రాంతాల నుంచి తీసుకొచ్చే యువతులతో కొందరు కామవాంఛను కూడా తీర్చుకుంటున్నారని, ఎవరికీ చెప్పొద్దంటూ బెదిరింపులకు కూడా దిగుతున్నారంటూ తమ వాంగ్మూలంలో వెల్లడించినట్లు తెలిసింది. నిందితులిచ్చిన వాంగ్మూలంలో దర్యాప్తు అధికారుల ముందు ఈ కానిస్టేబుళ్ల విషయాన్ని కూడా ప్రస్తావించారు. దీనిపై మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌తో 'నమస్తే తెలంగాణ' మాట్లాడగా.. నిందితులు ఈ విషయాన్ని వెల్లడించిన మాట వాస్తవమేనన్నారు. అయితే, నిజా నిజాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేస్తున్నామన్నారు. దర్యాప్తులో నిజమని తేలితేనే నిందితులు చెప్పింది నిజమని తెలుస్తుందన్నారు.

**తప్పించే యత్నం జరుగుతుందా..?**

స్పా సెంటర్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ముందుగా దాడి చేసి నిందితులను మధురానగర్ పోలీసులకు అప్పగించిన తరువాత మధురానగర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే స్పా సెంటర్ వద్ద సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న సమయంలో స్పా సెంటర్‌పై పోలీసులు దాడి చేయడానికి 20 నిమిషాల ముందు పెట్రోలింగ్ వాహనం అక్కడికి వచ్చిపోయినట్లు దృశ్యాలు కనిపించాయి. ఆ వాహనం ఎందుకు వచ్చిందనే విషయాన్ని స్పా నిర్వాహకుల వద్ద ఆరా తీస్తున్న క్రమంలో కానిస్టేబుళ్ల వ్యవహారం బయటకు వచ్చినట్లు సమాచారం. అయితే, సీసీ కెమెరాల విషయాన్ని పోలీసులు బయటపెట్టకుండా.. అక్కడ సీసీ కెమెరాలు పనిచేయడం లేదని చెప్పే ప్రయత్నం చేస్తుండటంతో కానిస్టేబుళ్లను రక్షించే ప్రయత్నం జరుగుతుందనే అనుమానాలు కలుగుతున్నాయి.



సింగిల్ క్యారమ్స్ పోటీల్లో పాల్గొన్న శ్రీనివాస్, ఆదిత్య

## జిల్లా స్థాయి క్యారమ్స్ పోటీల విజేత శ్రీనివాస్

మేడ్చల్, ఆగస్టు 25 : జిల్లా స్థాయిలో జరిగిన క్యారమ్స్ పోటీల్లో శ్రీనివాస్ విజేతగా నిలిచాడు. ఆయన సింగిల్ పోటీల్లో ఆదిత్యపై 25-0, 6-25, 23-17 స్కోర్‌తో విజయం సాధించాడు. అలాగే, డబుల్స్‌లో సాగర్‌తో కలిసి జయప్రసాద్, పాండ్యన్ జోడిని ఓడించారు. 17-14, 25-0 స్కోర్‌తో పైచేయి సాధించారు. కాగా, మహిళల సింగిల్స్ నందిని జమిన్ జన్నత్‌పై 9-25, 25-1, 25-7 స్కోర్‌తో విజయం సాధించారు.

## లైంగికదాడి కేసులో వ్యక్తి అరెస్టు

శేరిలింగంపల్లి, ఆగస్టు 25: లైంగికదాడి కేసులోని నిందితుడిని గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేశారు. మాదాపూర్ ఏసీపీ కథనం ప్రకారం.. గచ్చిబౌలి నివాసి ఎస్.ప్రభాకర్ రెడ్డి డీఎల్‌ఎఫ్ ఐటీ పార్కు వద్ద వరలక్ష్మి టిఫిన్ సెంటర్‌ను నిర్వహిస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ యువతి (35)తో పరిచయం ఏర్పడింది. ఇద్దరు కొంతకాలం కలిసి ఉన్నారు. ప్రభాకర్ రెడ్డి తనను నమ్మించి మోసం చేశాడని, పెండ్లి చేసుకుంటానని చెప్పి లొంగదీసుకున్నాడంటూ బాధిత యువతి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడిపై లైంగికదాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

## విభేదాలు దారుణం

చిక్కడపల్లి, ఆగస్టు 25: సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రైస్తవ ఆధ్యాత్మిక సంస్థలో విభేదాలు సృష్టించడం దారుణమని క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షుడు జెరుషలేము మత్తయ్య అన్నారు. గోల్కొండ చౌరస్తాలోని హెబ్రోన్ చర్చిలోకి ఆదివారం పోలీసులు ప్రవేశించారని తెలిపారు. చర్చి ట్రస్ట్ సభ్యులు ఎఫ్‌సీ పీటర్, జాన్ సుబ్బారెడ్డిని బలవంతంగా వేదికపైకి తీసుకెళ్లి ప్రార్థనల్లో భక్తులకు అసౌకర్యం కలిగించడం సరికాదన్నారు. చర్చిలో సొసైటీ కార్యదర్శి పీటరాచారి వర్గాన్ని పోలీసులు బెదిరించారన్నారు. ఏదైనా న్యాయ సమస్యలుంటే ప్రార్థనల ముందు లేదా ప్రార్థనల తర్వాత అధికారికంగా పరిశీలించాలన్నారు. చర్చల ద్వారా కోర్టు పరిధిలో నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.

## అక్రమ డంపింగ్.. టిప్పర్ల సీజ్

దుండిగల్, ఆగస్టు 25: నిర్మాణ రంగ వ్యర్థాల అక్రమ డంపింగ్‌కు పాల్పడుతున్న మరో మూడు టిప్పర్లను బాచుపల్లి పోలీసులు సీజ్ చేశారు. ఇతర ప్రాంతాల నుంచి భవన నిర్మాణ వ్యర్థాలను రాత్రి వేళల్లో తీసుకొచ్చి నివాస ప్రాంతాలు, ప్రభుత్వ భూముల్లో డంపింగ్ చేస్తున్న 5 టిప్పర్లను గురువారం రాత్రి బాచుపల్లి పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. సంబంధిత టిప్పర్లు ఒక్కొక్కదానికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించిన విషయం విధితమే. జీహెచ్‌ఎంసీ పరిధిలోని గాజులరామారం, సూరారం, కైసర్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి ఈ భవన నిర్మాణ వ్యర్థాలను రాత్రివేళల్లో తీసుకొచ్చి బాచుపల్లి డబుల్ బెడ్రూం ఇండ్ల సమీపంలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 186లో డంపింగ్ చేస్తున్నారు. పోలీసులు సదరు టిప్పర్లను సీజ్ చేసిన నేపథ్యంలో అక్రమ డంపింగ్‌కు పాల్పడుతున్న టిప్పర్ల యజమానులు తమ రూట్ మార్చుకుని ప్రగతినగర్‌ను ఆనుకొని ఉన్న మిథిలానగర్ సమీపంలోని ప్రభుత్వ ఖాళీ ప్రదేశాల్లో నిర్మాణ వ్యర్థాలను పడవేస్తున్నారు. అయితే, రాత్రి 10 గంటల నుంచి తెల్లవారు జామున 5 గంటల వరకు నిర్విరామంగా నివాసప్రాంతాల మధ్య టిప్పర్లు తిరుగుతుండటంతో విపరీతమై శబ్ద కాలుష్యం చోటు చేసుకుంటుంది. దీంతో పలువురు స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శనివారం అర్ధరాత్రి జగద్గిరిగుట్ట నుంచి నిర్మాణ వ్యర్థాలతో వస్తున్న మూడు టిప్పర్లను పోలీసులు సీజ్ చేశారు. టిప్పర్ యజమానుల వైఖరిలో మార్పురాకుంటే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఉపేందర్‌రావు హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నిజాంపేట, ఆగస్టు 25 : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటన 161వ జాతీయ రహదారిపై ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని నాందేడు-అకోల జాతీయ రహదారిపై బైక్‌పై ఇద్దరు బాచేపల్లి నుంచి శంకరమ్మపేట వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరిని దవాఖానకు తరలిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందారు. మృతుల్లో ఒకరిని కంగ్టి మండల పరిధిలోని భీమ్రా గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. నారాయణఖేడ్ ఎస్సై విద్యాచరణ్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# చోరీ కొచ్చి.. చావు కొనితెచ్చుకొని

**ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ డబ్బా తెరిచేందుకు విఫలయత్నం**
**గుండె పై జారిపడ్డ డబ్బా.. అక్కడికక్కడే మృతి**
**ఎల్లారెడ్డిగూడలో ఘటన**



ఫాస్ట్ ఫుడ్ సెంటర్ డబ్బా కింద పడి మృతి చెందిన పాపారావు

వెంగళరావునగర్, ఆగస్టు 25: అర్ధరాత్రి దాటాక ఫాస్ట్ ఫుడ్ సెంటర్ డబ్బాలో చోరీ చేసేందుకు వచ్చాడో దొంగ. ఫాస్ట్ ఫుడ్ సామగ్రితో అధిక బరువుతో ఉన్న డబ్బా ర్యాక్‌ను తెరిచేందుకు విఫలయత్నం చేశాడు. బలాన్నంతా ఉపయోగించి డబ్బాను అటూ ఇటూ ఊపాడు. పట్టుతప్పి ఆ డబ్బా దొంగోడి గుండెపై జారిపడింది. అంతే.. ఆ దొంగ డబ్బా కిందే ఇరుక్కుపోయి ప్రాణాలు పోగొట్టుకున్నాడు. ఈ ఘటన ఎల్లారెడ్డిగూడలో చోటు చేసుకుంది. మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ కథనం ప్రకారం.. ఎల్లారెడ్డిగూడ ప్రధాన రహదారిపై ఉన్న ఆగ్రా స్వీట్ హౌస్ బయట ఉన్న ఫాస్ట్ ఫుడ్ స్టాల్ వద్దకు ఆదివారం అర్ధరాత్రి 3.30 గంటల సమయంలో సుమారు 35 ఏండ్ల వయస్సున్న ఓ దొంగ వచ్చాడు. అమీర్‌పేట నుంచి యూసుఫ్‌గూడకు వెళ్లే ఈ రోడ్డు పక్కనే ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ డబ్బాలో చోరీ చేయడానికి విఫలయత్నం చేశాడు. డబ్బాకు ఉన్న ర్యాక్‌ను తెరిచేందుకు ప్రయత్నించాడు. అది తెరుచుకోలేదు. దీంతో డబ్బాను పట్టుకుని తన బలాన్నంతా ఉపయోగించి అటూ ఇటూ ఊపాడు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో నిల్వ ఉంచిన కిరాణా సామగ్రితో ఉన్న ఆ డబ్బా పట్టుతప్పి దొంగోడిపై పడింది. డబ్బా కిందే దొంగ చిక్కుకుని ప్రాణాలు పోగొట్టుకున్నాడు.

**మృతుడ్ని గుర్తించిన కుటుంబీకులు**

చోరీకి వచ్చి ప్రాణాలు కోల్పోయిన ఈ దొంగ ఎవరనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. శనివారం రాత్రి ఇంటి నుంచి వెళ్లిన తన భర్త పాపారావు (30)తిరిగి రాలేదని మృతుడి భార్య ఎస్‌ఆర్ నగర్ పోలీసులను సంప్రదించింది. ఎల్లారెడ్డిగూడలోని మృతదేహాన్ని చూసిన ఆమె పాపారావుగా గుర్తించింది. తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడికి చెందిన తాము అమీర్‌పేట ధరమ్‌కరమ్ రోడ్డులో ఉన్న ఓ అపార్ట్‌మెంట్ వాచ్‌మన్‌గా పనిచేస్తున్నామని పోలీసులకు చెప్పింది.

**సీసీటీవీ ఫుటేజీలో దృశ్యాలు**

చోరీకి వచ్చి.. ప్రమాదవశాత్తూ మృతి చెందిన వాచ్‌మన్ పాపారావు కేసుకు సంబంధించి నమోదైన సీసీటీవీ ఫుటేజీని పోలీసులు సేకరించారు. ఒక్కసారిగా పెద్ద శబ్దంతో డబ్బా పడటంతో పాపారావు మృతి చెందిన దృశ్యాలు రికార్డయ్యాయి. చోరీ చేయడానికి వచ్చి.. ప్రాణాలు కోల్పోయిన పాపారావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖాన మార్చురీకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# గోకుల్ చాట్ పేలుళ్లకు 17 ఏండ్లు..

**ఆదుకోవాలని సీఎంను కోరిన బాధితులు**

సుల్తాన్‌బజార్, ఆగస్టు 25: గోకుల్ చాట్‌లో బాంబు పేలుళ్లు సంభవించి 17 ఏండ్లు పూర్తయ్యింది. 2007, ఆగస్టు 25న కోఠి గోకుల్ చాట్, లుంబినీ పార్కు వద్ద జరిగిన బాంబు పేలుళ్లలో చాలా మంది అమరులయ్యారు. చాలా మంది గాయపడ్డారు. గాయపడిన బాధితుల్లో సయ్యద్ రహీం ఒకరు. రహీం కన్నుపోయింది. ఈ పేలుళ్ల ఘటనను గుర్తు చేసుకుంటూ ఆదివారం మిగతా బాధితులతో కలిసి సయ్యద్ రహీం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2007, ఆగస్టు 25న జరిగిన జంట పేలుళ్లలో 42 మంది అమాయక ప్రజలు మృత్యువాత పడ్డారని, సుమారు 300లకు పైగా తీవ్రంగా గాయపడి నేటికి మానని గాయంగానే మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పేలుళ్లు జరిగిన రోజే మరణించినా బాగుండేదని, గాయాలతో జీవించలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి తమలాంటి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రతి ఏడాది ఆగస్టు 25న బాంబు పేలుళ్ల బాధితులు కలిసి ఈ ఘటనలో అమరులైన వారికి నివాళులర్పిస్తున్నామన్నారు. ఈ పేలుళ్లలో తాను ఒక కన్ను పూర్తిగా కోల్పోయానంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్న నగరంలో జరిగిన ఉగ్ర దాడితో నెత్తుటి మరకలు నేటికి చెదిరిపోలేదన్నారు. బాంబు పేలుళ్ల బాధితుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు స్పందించి డబుల్ బెడ్రూం ఇండ్లు, బస్‌పాస్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.




కోఠిలోని గోకుల్ చాట్ వద్ద జరిగిన బాంబు పేలుళ్లలో అమరులైన వారికి నివాళులర్పిస్తున్న బాధితులు సయ్యద్ రహీం, కరుణాకర్, మహ్మద్ ఇబ్రహీం





ఆదివారం ఇందిరాపార్క్ చౌరస్తా నుంచి రామకృష్ణ మఠం వెళ్లే మార్గంలో గుంతల మయమైన రహదారి